SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 194 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 13-11-2026

నెమ్మదిగా అడుగులు వేస్తున్న రాప్తాడు బాలిక



- రాప్తాడు జడ్పీ ఉన్నతపాఠశాలలో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థిని బెంగళూరు మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.
- క్రమక్రమంగా బాధితురాలి ఆరోగ్యం మెరుగుపడుతున్నట్లు వైద్యులు తెలిపారు.

రాప్తాడు జడ్పీ ఉన్నతపాఠశాలలో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థిని మిగతా 2లో

- రూ. 12 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం
- ప్రపంచమంతా ఏపీ ఉత్పత్తులు: విశాఖ సమ్మిట్‌లో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- విశాఖలోని ఏయూ మైదానంలో ప్రారంభమైన సీఐఐ సదస్సు
- రెండున్నరేళ్ల కూటమి పాలనలో ఏపీ ఎంతో అభివృద్ధి చెందింది: చంద్రబాబు
- ప్రధాని మోదీ జన్ విశ్వాస్ అని పిలుపు ఇచ్చారు.
- ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా అనుమతులు రియల్ టైమ్‌లో ఇస్తున్నాం
- పారిశ్రామిక ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతా ద్వారా అందిచాలని నిర్ణయం తీసుకున్నాం
- ఇవాళ్టి నుంచే ఎస్క్రో ఖాతా పనిచేయడం ప్రారంభిస్తుంది
- ఇన్వెస్ట్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను ఏపీ నుంచి ప్రారంభిస్తున్నాం
- త్వరలోనే ఈ చట్టాన్ని దేశం కూడా ఆచరించే పరిస్థితి వస్తుంది.

యాక్సెస్ టూ ఈక్వాలిటీ ఇండెక్స్ లో ఏపీ

రెండో స్థానంలో ఉంది

విశాఖలో సీఐఐ సమ్మిట్ ఘనంగా ప్రారంభం..



విశాఖపట్నంలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 59 దేశాలకు మిగతా 2లో

ఇప్పటివరకూ ఒక్కరైనా సమాధానం చెప్పారా?



- ఎమ్మెల్సీ అప్పిరెడ్డిపై తప్పుడు కేసు పెట్టారు. అప్పిరెడ్డికి రక్షణ కల్పించలేనని జైలు సూపరింటెండెంట్ లెటర్ రాశారు.
- రక్షణ కల్పించలేకపోతే మీరెందుకు గుడ్డి గుర్రం పళ్లు తోముతారా? బ్యాలెట్ బాక్సు ఎందుకు బస్సులో నుంచి కిందకు దించారు?. బ్యాలెట్ బాక్సు వెంట పోలీసులు ఎందుకు లేరు.

ఎమ్మెల్సీ అప్పిరెడ్డిపై తప్పుడు కేసు పెట్టారు. అప్పిరెడ్డికి రక్షణ కల్పించలేనని జైలు సూపరింటెండెంట్ లెటర్ రాశారు. రక్షణ కల్పించలేకపోతే మీరెందుకు గుడ్డి గుర్రం పళ్లు తోముతారా? బ్యాలెట్ బాక్సు ఎందుకు బస్సులో నుంచి కిందకు దించారు?. మిగతా 2లో

2047 వరకు వేచి చూడాల్సిన పనిలేదు.. అంతకంటే ముందే వికసిత భారత్

- వికసిత భారత్ లక్ష్యం అందుబాటులోనే ఉందన్న ప్రధాని మోదీ
- 2047 అనేది డెడ్‌లైన్ కాదు, నిరంతర లక్ష్య సాధన మార్గమని వెల్లడి



'వికసిత భారత్' లక్ష్యం మనకు పూర్తిగా అందుబాటులోనే మిగతా 2లో

మోడీ ప్రభుత్వ పునాదులు కదిలాయి..

- యువత పారదర్శకత కోరుతోంది
- మోదీ, బీజేపీ మాటలు విశ్వసించడం లేదు
- ఆత్మకథలో సోనియాగాంధీ వెల్లడి



న్యూఢిల్లీ: మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ పునాదులు కదిలిపో యాయని, ఎక్కువ కాలం మనుగడ సాగించలేదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌ప ర్సన్ మిగతా 2లో

జాతీయ ఐక్య ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఇప్పటికీ సాధ్యమే

- ఇజ్రాయెల్‌లో ఊహించని ట్విస్ట్.. ఒక్క రోజులో మాట మార్చిన నెతన్యాహు!
- ఇజ్రాయెల్ రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. ఎన్నికల్లో ఆశించిన మెజారిటీ రాకపోవడం.. ప్రత్యర్థి గడి ఐసెన్‌కోట్‌కు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం లభించడం.. మరోవైపు సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు లెక్కలు సరిపోకపోవడంతో బెంజమిన్ నెతన్యాహు కొత్త రాజకీయ వ్యూహానికి తెరతీశారు.



జెరూసలేం: ఇజ్రాయెల్ రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. ఎన్నికల్లో ఆశించిన మెజారిటీ రాకపోవడం.. ప్రత్యర్థి గడి ఐసెన్‌కోట్‌కు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం లభించడం.. మరోవైపు సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు లెక్కలు సరిపోకపోవడంతో మిగతా 2లో

ఇలాంటి ఈవెంట్లు నిర్వహించడం చంద్రబాబుకు అనవాయితీగా మారింది



- విశాఖ సమ్మిట్ కేవలం పబ్లిసిటీ కోసమే
- విశాఖపట్నంలో నిర్వహిస్తున్న పార్టనర్‌షిప్ సమ్మిట్ కేవలం ప్రచారం కోసమేనని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శించారు.
- ఈ సమ్మిట్‌లో పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు ఎవరూ పాల్గొన లేదని, రాష్ట్రానికి ఎలాంటి పెట్టుబడులు రాలేదని ఆరోపించారు.
- అంతేకాదు చంద్రబాబు వల్ల రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన జరగదని మరోసారి తేలిపోయిందన్నారు.

విశాఖపట్నంలో నిర్వహిస్తున్న పార్టనర్‌షిప్ సమ్మిట్ కేవలం ప్రచారం కోసమేనని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. ఈ సమ్మిట్‌లో పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు ఎవరూ పాల్గొన లేదని, రాష్ట్రానికి ఎలాంటి పెట్టుబడులు రాలేదని ఆరోపించారు. అంతేకాదు మిగతా 2లో

- చెరువు విస్తరణ కోసం 2 ఎకరాల స్థలాన్ని అందించిన నటుడు నాగార్జున
- 14 ఎకరాలకు కుంచించుకుపోయిన తమ్మిడి కుంటను 30 ఎకరాలకు విస్తరించిన ప్రభుత్వం
- నగరంలో చెరువుల పరిరక్షణతో పాటు లేక్ ఎకానమీని ప్రోత్సహిస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటన
- మూసీ నది పునరుజ్జీవనం ద్వారా నల్గొండ జిల్లా ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని హామీ
- "నిన్నటి వరకు అందరూ శిల్పారామం గురించే మాట్లాడుకున్నారు.. కానీ ఇవాళ్టి నుంచి తమ్మిడి కుంట గురించే మాట్లాడుకుంటారు
- ఇకపై ఐటీ ఉద్యోగులు 'వర్క్ ఫ్రమ్ హోమ్' కాదు.. 'వర్క్ ఫ్రమ్ తమ్మిడికుంట' అంటారు" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.
- నగరంలో ఆధునికీకరించిన తమ్మిడికుంట చెరువును ఆయన ప్రారంభించారు.
- కొంతమందికి తాత్కాలికంగా నష్టం జరిగినా, రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును అందించాలన్న లక్ష్యంతోనే తమ్మిడికుంటను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని స్పష్టం చేశారు.

ఇక నుంచి వర్క్ ఫ్రమ్ హోమ్ కాదు..

వర్క్ ఫ్రమ్ తమ్మిడికుంట

తమ్మిడికుంట చెరువును ప్రారంభించిన సీఎం



"నిన్నటి వరకు అందరూ శిల్పారామం గురించే మాట్లాడుకున్నారు.. కానీ ఇవాళ్టి నుంచి తమ్మిడి కుంట గురించే మాట్లాడుకుంటారు. ఇకపై ఐటీ ఉద్యోగులు 'వర్క్ ఫ్రమ్ హోమ్' కాదు.. 'వర్క్ ఫ్రమ్ తమ్మిడికుంట' అంటారు" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నగరంలో ఆధునికీకరించిన తమ్మిడికుంట చెరువును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొంతమందికి తాత్కాలికంగా నష్టం జరిగినా, రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును అందించాలన్న లక్ష్యంతోనే తమ్మిడికుంటను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని స్పష్టం చేశారు. మిగతా 2లో

జియో తరహాలోనే గ్రీన్ ఎస్ఎమ్ వ్యూహం



- కొత్తగా వచ్చిన గ్రీన్ ఎస్ఎమ్ క్యాబ్ సర్వీసులపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్
- గతంలో జియో తరహాలోనే మార్కెట్‌ను గుత్తాధిపత్యం చేసేందుకు సంస్థ ప్రయత్నిస్తోందని ఆరోపణ
- రాష్ట్రంలో సుమారు 6 లక్షల మంది ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఉపాధి ప్రమాదంలో పడుతుందని ఆందోళన

హైదరాబాద్‌లో కొత్తగా కార్యకలాపాలు ప్రారంభించిన 'గ్రీన్ ఎస్ఎమ్' ఎలక్ట్రిక్ క్యాబ్ సంస్థ తీరుపై బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఒక కంపెనీ తన వ్యాపార విస్తరణ కోసం స్థానిక ఆటో, క్యాబ్ డ్రైవర్ల పొట్ట కొట్టాలని చూస్తోందని ఆరోపించారు. మిగతా 2లో

మీ కలతోపాటు.. ఆంధ్రప్రదేశ్ కలను నిజం చేయడంలో భాగస్వాములు కండి

భవిష్యత్తు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ గొప్ప వేదిక

- గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లోనూ పెట్టుబడులు పెట్టాలి
- చిన్నస్థాయి పారిశ్రామికవేత్తలను కలుపుకొని వెళ్లండి
- శాంతిభద్రతల పరిరక్షణ, వేగంగా అనుమతులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం
- క్షేత్రస్థాయిలో పెట్టుబడుల ప్రతిఫలాలు కనిపించాలి
- విశాఖలో జరుగుతున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొని, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్



'ఆంధ్రప్రదేశ్ అవకాశాల గని. పెట్టుబడిదారులు ఉన్నతమైన ఆలోచనలతో రాష్ట్రానికి రండి.. మీరు అత్యంత ఉన్నతంగా ఎదుగుతారు. మీరు ఓ స్పష్టమైన విజన్ తో పెట్టుబడులు పెట్టండి... రాష్ట్రం మీకు సొంతిల్లులా పని చేస్తుంది. మీరు భవిష్యత్తు మీద మిగతా 2లో

రేవంత్‌రెడ్డి.. రైతులకు ఇచ్చిందేమీ లేదు

- మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిండు
- బాధిత కుటుంబానికి ధీమానిచ్చే బీమాను ఆపేసిండు
- అష్టగ్రహాల్లా ఉన్న బీజేపోళ్లూ రాష్ట్రానికి ఏం చేస్తలేరు..
- కరువు, అభివృద్ధిపై పట్టింపు లేని సీఎం
- నా గడ్డంపై కామెంట్లు చేశాడు
- రేవంత్‌లా కావాలని ఎవరికైనా ఉంటుందా?

'తెలంగాణలో చిన్న, సన్నకారు రైతులు 93 శాతం మంది ఉన్నారు. అరఎకరం, ఎకరం ఉన్న రైతుకు ఏమైనా జరగకూడనిది జరిగి ఇంటిపెద్ద చనిపోతే ఆ కుటుంబం మిగతా 2లో

ఏపీని మీ కార్పొరేట్ హోంగా మార్చుకోండి.. పారిశ్రామికవేత్తలకు ఫోన్ కాల్ దూరంలో ఉంటాం

సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో పరాగ్ శర్మతో భేటీ అయిన లోకేశ్

- పెట్టుబడిదారుల రక్షణకు త్వరలో 'ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ యాక్ట్' తీసుకొస్తామని ప్రకటన
- ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలకు ఎస్క్రో ఖాతాల ద్వారా చెల్లింపులు జరుపుతామని హామీ
- భారీ పెట్టుబడులతో ఏపీ పారిశ్రామిక రంగ స్వరూపం మారిపోయిందని వెల్లడి
- ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే తాను, సీఎం అందుబాటులో ఉంటామని భరోసా



"గ్లోబల్ పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్‌ను కేవలం సందర్శించడం కాదు, ఇక్కడ పెట్టుబడులు పెట్టండి, ఆవిష్కరించండి, ఎదగండి. మీ ఫ్యాక్టరీలు మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్‌ను మీ కార్పొరేట్ హోమ్‌గా మార్చుకోండి" అని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో అట్టహాసంగా ప్రారంభమైన మిగతా 2లో

2047 వరకు వేచి చూడాల్సిన పనిలేదు.. అంతకంటే ముందే వికసిత భారత్

ఉందని, ఇటీవలి సంవత్సరాలలో దేశం సాధించిన విజయాలే దీనికి నిదర్శనమని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. 2047వ సంవత్సరాన్ని మనం వేచి చూడాల్సిన డెడ్‌లైన్‌గా కాకుండా, ఆ లక్ష్యం దిశగా నిరంతరం పురోగతి సాధించాల్సిన మార్గంగా చూడాలని ఆయన స్పష్టం చేశారు. నేడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆధ్వర్యంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'దీపావళి మిలన్ సమారోహ్' కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "భారత్ నేడు సాధిస్తున్న విజయాల దృష్ట్యా, వికసిత భారత్ లక్ష్యం మనకు అందనంత దూరంలో లేదు" అని అన్నారు. సాంకేతిక, మౌలిక సదుపాయాల రంగాల్లో దేశం సాధించిన ప్రగతిని ఆయన ఉదహరించారు. "ఒకప్పుడు ఊహించడానికే కష్టంగా ఉన్న మైలురాళ్లను భారత్ ఇప్పుడు అందుకుంటోంది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను దింపి భారత్ చరిత్ర సృష్టిస్తుందని, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా ఎదుగుతుందని ఎవరైనా ఊహించారా? గత 12 ఏళ్లలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థను నిర్మించుకున్నాం. మన యూపీఐ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రియల్ టైమ్ పేమెంట్ సిస్టమ్‌గా నిలిచింది. ఇవన్నీ సాధించగలిగినప్పుడు, వికసిత భారత్ కలను కూడా మనం కచ్చితంగా సాకారం చేసుకోగలం. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి నిర్మిస్తారని ఎవరు భావించారు?" అని ప్రధాని పేర్కొన్నారు.గత 12 ఏళ్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వచ్చిన మార్పును ఆయన ఉదహరించారు. "మిత్రులారా.. 12 ఏళ్ల క్రితం నాలుగు లేన్ల రహదారి నిర్మాణం కూడా పెద్ద విజయంగా భావించేవారని గుర్తుంచుకోండి.

మోడీ ప్రభుత్వ పునాదులు కదిలాయి..

సోనియాగాంధీ తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'లో పేర్కొన్నారు. హార్పర్ కాలిన్స్ ఇండియా ప్రచురించిన ఈ పుస్తకం మంగళవారమే విడుదలైన విషయం తెలిసిందే. అందులోని అంశాలపై ఇప్పటికే పలు విస్తృత కథనాలు ప్రచురితం కాగా.. మరిన్ని వెలుగు చూస్తున్నాయి. నరేంద్రమోదీ ప్రభుత్వంపై సోనియా గాంధీ ఏం రాశారంటే.... "కొత్త తరం పారదర్శకత కోరుకుంటోంది. అన్యాయం, అణచివేతలను సహించడం లేదు. కొంత సమయం తీసుకోవచ్చునేమో కానీ.. చక్రం తిరుగుతుంది. వాళ్లు విజయం సాధిస్తారు. ఈ దేశపు ఆత్మను పునరుజ్జీవింపచేస్తారు. గాయాలను మాన్పుతారు."అని. ఎన్నో కష్టాలకు ఓర్చి సాధించుకున్న స్వాతంత్ర్యం, జాగ్రత్తగా అభివృద్ధి చేసుకున్న సామరస్యాలను ఈ దేశ యువతీ యువకులు కాపాడతారని సోనియా ఆశాభావం వ్యక్తం చేశారు. "ప్రభుత్వం తనకున్న ప్రజాదరణ యథాతథంగా ఉందని చెబుతుంది. కానీ పునాదులు కదిలాయి అన్నది నా విశ్వాసం. దేశంలోని ప్రధాన మీడియా ఏకపక్షంగానే ఉంది. కానీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే దాని అభద్రతను బయటపెడుతున్నాయి"అని వివరించారు. ఇటీవలి కాలంలో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటు చేసుకున్నాయనేందుకు బలమైన ఆధారాలున్నాయని సోనియా చెప్పారు. "పార్లమెంటులో ప్రభుత్వం చైనా దురాక్రమణ, ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తూ తీసుకుంటున్న చట్టాలు, మైనారిటీ హక్కులు, వ్యక్తుల ప్రైవసీ, వంటి అనేకానేక కీలక అంశాలపై చర్చను ఈ ప్రభుత్వం దాటవేస్తోంది. అదే సమయంలో అధికారిక వివరణలను ఏమాత్రం నమ్మశక్యంగా ఉండటం లేదు. ప్రజలు ధరల పెరుగుదల, నిరుద్యోగం, పెచ్చుమీరిన అవినీతికి ప్రభావితమవుతున్నారు కానీ.. మాట్లాడేందుకు భయపడుతున్నారు."అన్నారు.

జాతీయ ఐక్య ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఇప్పటికీ సాధ్యమే

బెంజమిన్ నెతన్యాహు కొత్త రాజకీయ వ్యూహానికి తెరతీశారు. నిన్నటి వరకు అరబ్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన ఆయన.. ఇప్పుడు జాతీయ ఐక్య ప్రభుత్వమే పరిష్కారమంటూ కొత్త ప్రతిపాదన ముందుకు తెచ్చారు. దీంతో ఇజ్రాయెల్ రాజకీయాల్లో మరోసారి చర్చ మొదలైంది.నెతన్యాహు క్నెసెట్ (ఇజ్రాయెల్ పార్లమెంట్) ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ.. జాతీయ ఐక్య ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఇప్పటికీ సాధ్యమేనని ప్రకటించారు. నిన్న జాతీయ ఐక్య ప్రభుత్వం ఎందుకు అవసరమో చెప్పాను. ఈరోజు అది ఎందుకు సాధ్యమో చెబుతున్నాను అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశం కీలక పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పుడు రాజకీయ విభేదాలను పక్కనపెట్టి అందరూ ఒక్కటవ్వాలని పిలుపునిచ్చారు. మతపరమైన, రాజకీయపరమైన భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ గత మూడేళ్ల యుద్ధ సమయంలో ఇజ్రాయెల్ ప్రజలు కలిసికట్టుగా పోరాడారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అదే ఐక్యత అవసరమని పేర్కొన్నారు. సాధ్యమైన సంకీర్ణ భాగస్వాములతో చర్చలు కొనసాగిస్తానని, దేశం ఎదుర్కొంటున్న సవాళ్లతో పాటు అవకాశాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు.అయితే నెతన్యాహు తాజా ప్రకటనకు ముందు రోజు చేసిన వ్యాఖ్యలు మాత్రం రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. క్నెసెట్‌లో ప్రసంగిస్తూ అరబ్ ఎంపీలు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్నారని, ఇజ్రాయెల్ ఉనికినే దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు.

ఇలాంటి ఈవెంట్లు నిర్వహించడం చంద్రబాబుకు ఆనవాయితీగా మారింది

చంద్రబాబు వల్ల రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన జరగదని మరోసారి తేలిపోయిందన్నారు.గతంలో నిర్వహించిన సమ్మిట్‌లలో చేసుకున్న ఒప్పందాలకు, వాస్తవంగా ప్రారంభమైన పరిశ్రమలకు ఎలాంటి సంబంధం లేదని ఆయన విమర్శించారు. ఇలాంటి ఈవెంట్లు నిర్వహించడం చంద్రబాబుకు ఆనవాయితీగా మారిందని, ప్రభుత్వ సొమ్ముతో ప్రచారం చేసుకోవడం చంద్రబాబు, లోకేశ్‌లకు అలవాటేనని అన్నారు.గత రెండున్నరేళ్లలో చేసుకున్న ఒప్పందాలు, వాస్తవంగా ప్రారంభమైన పరిశ్రమల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయగలరా? 20 లక్షల ఉద్యోగాలు ఎవరికి కల్పించారో వివరాలు చెప్పగలరా? అని ప్రశ్నించారు. జగన్ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు, పోర్టులను కూడా చంద్రబాబు తన ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.మచిలీపట్నం పోర్టు నిర్మాణాన్ని అడ్డుకునేందుకు చంద్రబాబు కోర్టులకు వెళ్లారని, అయినప్పటికీ జగన్ సమస్యలను పరిష్కరించి ప్రాజెక్టును ఒక కొలిక్కి తీసుకొచ్చారని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని కూడా జగన్ తీసుకొచ్చారని అన్నారు.విశాఖలో 3 వేల ఎకరాల భూమిని ఊరూపేరు లేని కంపెనీలకు చంద్రబాబు కట్టబెట్టారని ఆరోపించారు. ఇప్పటికైనా పబ్లిసిటీ స్టంట్లను చంద్రబాబు ఆపాలని డిమాండ్ చేశారు. జగన్ హయాంలో తీసుకొచ్చిన కంపెనీలకే చంద్రబాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరుగుతున్నా చంద్రబాబుకు పట్టదం లేదని అన్నారు. తుపాను వచ్చినా, కరువు వచ్చినా, సమ్మిట్‌లు నిర్వహించినా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయన్సర్లతో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు.

జియో తరహాలోనే గ్రీన్ ఎస్ఎమ్ వ్యూహం

గ్రీన్ ఎస్ఎమ్ వ్యాపార వ్యూహాన్ని గతంలో టెలికాం రంగంలో జియో ప్రవేశంతో ఆయన పోల్చారు. "2016లో జియో అనే కంపెనీ ఫ్రీ డేటా, ఫ్రీ కాల్స్ అనే ఆఫర్‌తో ప్రజల ముందుకొచ్చింది. ఫ్రీ ఆఫర్‌తో జియో రాగానే ఎయిర్‌సెల్, టాటా డొకోమో, రిలయన్స్ టెలికమ్యూని కేషన్స్ వంటి కంపెనీలు కనుమరుగయ్యాయి. వొడాఫోన్, ఐడియా కలిసిపోయాయి. పోటీదారులంతా లేకుండా పోయాక లక్షల మంది కస్టమర్లు వచ్చాక జియో రేట్లు పెంచడం మొదలుపెట్టింది. ఇప్పుడు గ్రీన్ ఎస్ఎమ్ అనే కంపెనీ కూడా సరిగ్గా అదే చేయబోతోంది" అని పేర్కొన్నారు.ప్రస్తుతం కిలోమీటరుకు రూ.8 అంటూ తక్కువ ధరలతో కస్టమర్లను ఆకర్షిస్తున్నారని ఆయన చెప్పారు. "ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లంతా మీ ఆటోలు, క్యాబ్‌లు బంద్ చేసుకోండి.. మీ ర్యాపిడోలు ఆపేసి మా దగ్గరకు వచ్చి జీతానికి డ్రైవర్లుగా చేరండి అని గ్రీన్ ఎస్ఎమ్ పరోక్షంగా చెబుతోంది" అని విమర్శించారు. ఈ పరిణామాల వల్ల రాష్ట్రంలోని సుమారు 6 లక్షల మంది డ్రైవర్ల జీవనోపాధి ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక డ్రైవర్ల ఉపాధి దెబ్బతింటుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్లు చోద్యం చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు.

నెమ్మదిగా అడుగులు వేస్తున్న రాప్తాడు బాలిక

బెంగళూరు మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. క్రమక్రమంగా బాధితురాలి ఆరోగ్యం మెరుగుపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం బాధితురాలి ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. బాలిక నెమ్మదిగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు.స్వయంగా శ్వాస తీసుకుంటోందని.. రాత్రి నిద్రలో మాత్రం స్వల్పంగా ఆక్సిజన్ సాయం అవసరం అవుతోందని మంత్రి చెప్పారు. వైద్య సిబ్బంది సహాయంతో బాధితురాలు నెమ్మదిగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. వ్యాయామ చికిత్స కొనసాగుతోందన్నారు. బాలిక ముఖంపై కుట్లు తొలగించారని.. గాయాలకు వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిపారు. మెత్తటి ఆహారాన్ని నోటి ద్వారా స్వయంగా తీసుకుంటోందన్నారు. రక్తపోటు, ఇతర ఆరోగ్య సూచీలు నిలకడగా ఉన్నట్లు బెంగళూరు మణిపాల్ ఆస్పత్రి వైద్యులు వెల్లడించినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

ఇప్పటివరకూ ఒక్కరైనా సమాధానం చెప్పారా?

బ్యాలెట్ బాక్సు వెంట పోలీసులు ఎందుకు లేరు. ఇప్పటివరకూ ఒక్కరైనా సమాధానం చెప్పారా?. పట్టాభిపురం సిబ్బంది గంగా వెంకటేశ్వర్లుపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్నా. బ్యాలెట్ బాక్సు పగలగొట్టి రిగ్గింగ్‌కు పాల్పడిన టీడీపీ వారిపై కేసులు లేవు. తన సామాజిక వర్గానికి చెందిన కొమ్మినేని కోటేశ్వరరావుకు మేలు చేయాలని సీఐ ప్రయత్నించారు.ఖాకీ బట్టలేసుకున్న పోలీసులకు కులపిచ్చేంటి?. కోయ ప్రవీణ్, చెరుకూరి శ్రీధర్, గంగా వెంకటేశ్వర్లు, వంశీ కులపిచ్చితో కొట్టుకుచస్తున్నారు. 2029లో కచ్చితంగా రియాక్షన్ ఉంటుంది. మా రియాక్షన్‌ను మీరు తట్టుకోలేరు. అప్పిరెడ్డికి జైల్లో ఎలాంటి సౌకర్యాలు లేవు. రెండు బారికేడ్ల అవతల అప్పిరెడ్డిని చూపించారు. గుంటూరు జైల్లో చాలా ప్రత్యేకమైన నిబంధనలు అమలు చేస్తున్నారు. చట్టం ప్రకారం ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తికి కల్పించవలసిన సౌకర్యాలు కూడా కల్పించలేదు.వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అప్పిరెడ్డిపై అక్రమ కేసు దుర్మార్గమైన చర్య అంటూ మాజీ మం?త్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వెంగళాయపాలెం బ్యాలెట్ బాక్స్ మాయం చేయాలని అధికారులు చూశారు. అధికారులు బ్యాలెట్ బాక్స్‌లు మాయం చేయడాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డుకున్నారు. న్యాయం కోసం ధర్నా చేస్తున్న అప్పిరెడ్డి సహా వైఎస్సార్‌సీపీ నేతలపై లాఠీచార్జ్ చేశారు" అని అంబటి రాంబాబు ధ్వజమెత్తారు."బ్యాలెట్ బాక్స్‌లు తీసుకెళ్లే అధికారి డెకాయిట్రా..? ధర్నా చేసినవారా?. పోలీసులు రక్షణలో టీడీపీ నేతలు, అధికారులు దౌర్జన్యం చేస్తున్నారు. లేళ్ల అప్పిరెడ్డి మీద టీడీపీ నేతలు చాలా కక్షపెట్టుకున్నారు. అన్యాయాలను అడ్డుకుంటే అక్రమ కేసులు పెడుతున్నారు. లేళ్ల అప్పిరెడ్డి అక్రమ అరెస్ట్‌ను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి.

ఇక నుంచి వర్క్ ఫ్రమ్ హోమ్ కాదు.. వర్క్ ఫ్రమ్ తమ్మిడికుంట

చెరువుల ఆక్రమణలతోనే కాలనీలు జలమయం

హైదరాబాద్ నగరం అంటేనే 'రాక్స్ అండ్ లేక్స్ సిటీ' అని సీఎం గుర్తుచేశారు. గతంలో నగరంలో 1372 చెరువులు ఉండేవని, కానీ వివిధ కారణాలు, ఆక్రమణల వల్ల దాదాపు 50 శాతం చెరువులు కనుమరుగైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులను కబ్జా చేయడం వల్లే కొద్దిపాటి వర్షం పడినా రోడ్లపైకి నీళ్లు రావడం, కాలనీలు చెరువులను తలపించడం జరుగుతోందని.. ఈ దుస్థితిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. వందేళ్ల క్రితమే మూసీ వరదల నుంచి నగరాన్ని రక్షించడానికి నిజాం పాలకులు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలను నిర్మించారని, ముచుకుందా నది.. మూసా, ఈసా సంగమంతో మూసీగా రూపాంతరం చెంది నదీ నాగరికతకు కేంద్రంగా మారిందని గుర్తుచేశారు.

మూసీ ప్రక్షాళన ఆగదు.. బాధితులకు అండగా ఉంటాం

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మూసీ తీవ్రంగా కలుషితమైందని, ఆ విషపు నీటి ప్రభావంతో నల్లగొండ జిల్లా ప్రజలు దశాబ్దాలుగా తీవ్ర అనారోగ్యాలతో శిక్ష అనుభవిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మూసీ పునరుజ్జీవనం చేపట్టాలని సంకల్పించామని చెప్పారు. "మూసీకి కావాల్సింది కేవలం బాహ్య సుందరీకరణ కాదు.. దానికి పూర్తిస్థాయి పునరుజ్జీవం కల్పించడమే మా లక్ష్యం. ఈ ప్రక్రియలో ఏ ఒక్కరికీ అన్యాయం లేదా నష్టం జరగకుండా ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకుంటుంది. త్వరలోనే మూసీ పునరుజ్జీవం తొలి దశ పనులను ప్రారంభిస్తాం" అని వెల్లడించారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు మాట్లాడాలని, నగరాభివృద్ధి కోసం అన్ని పక్షాలూ రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

'లేక్ ఎకానమీ' అభివృద్ధికి పెద్దపీట

నగరంలోని చెరువులను కాపాడుకుంటూనే వాటి చుట్టూ 'లేక్ ఎకానమీ'ని ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ్మిడికుంట ప్రాంగణంలో ప్రజలకు పూర్తి భద్రత ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే చెరువు ఆవరణలో ఒక జమ్మి చెట్టును నాటాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సూచించారు. అలా చేస్తే దసరా వంటి సంప్రదాయ వేడుకలకు చెరువులు కేంద్ర బిందువులుగా మారి, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడానికి ఎంతగానో దోహదపడతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి తమ్మిడికుంట చెరువును ప్రారంభించారు. తమ్మిడికుంట చెరువు చుట్టూ ఉన్న కబ్జాలను హైడ్రా తొలగించి సుందరీకరణ పనులు చేపట్టింది. చెరువును అద్భుతంగా పునరుద్ధరించగా నేడు సీఎం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తుమ్మిడికుంట పునరుజ్జీవనానికి సంకల్పించినప్పుడు కొందరికి ఇబ్బంది కలిగి ఉండొచ్చన్నారు. కొందరికి ఇబ్బంది కలిగినా తరాలకు మేలు జరుగుతుందని చెరువుల పునరుద్ధరణ చేపట్టామని తెలిపారు. అక్కినేని నాగార్జున పెద్ద మనసుతో రెండు ఎకరాలు ఇచ్చారని అన్నారు.

దనాగార్జున నిజమైన హైదరాబాదీ, రియల్ హీరో అంటూ కొనియాడారు. తామంతా జిల్లాలో పుట్టి హైదరాబాద్ వచ్చామని, కానీ నాగార్జున ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగారని, ఆయన అసలైన హైదరాబాదీ అని అన్నారు. 14 ఎకరాలకు తగ్గిన చెరువును 30 ఎకరాలకు పెంచామని తెలిపారు. ప్రపంచంలో చాలా ప్రాంతాల్లో నాగరికతను అభివృద్ధి చేసుకుంటున్నారని అన్నారు. నదితోనే నాగరికత అని, మూసీ నిజాం ఫ్రంట్ ను నిజాం అభివృద్ధి చేశారని చెప్పారు. మూసీ పరిసరాల్లో ఆనాడు అభివృద్ధి జరిగిందని అన్నారు. ఇప్పుడు మూసీ కాలుష్యమైందని, నల్గొండ జిల్లాకు కాలుష్యం శాపంగా మారిందని వ్యాఖ్యానించారు. అందుకే మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు.

9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉన్నత విద్యగా పరిగణించి విద్యార్థులకు ప్రత్యేక విద్య అందించాలని సూచించారు.విద్యార్థులకు 12వ తరగతి నుంచే నైపుణ్య శిక్షణ (స్కిల్లింగ్) అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా సంస్కరణలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. నర్సరీ నుంచి యూనివర్సిటీ వరకు నాణ్యమైన విద్యా బోధన ద్వారా, ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. విద్యా శాఖపై ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి వరకు విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇప్పటివరకు ఉన్న ప్రగతిని అధికారులు వివరించారు.

యాక్సెస్ టూ ఈక్వాలిటీ ఇండెక్స్ లో ఏపీ రెండో స్థానంలో ఉంది.

చెందిన పారిశ్రామిక ప్రతినిధులు, అంతర్జాతీయ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. ఈ రెండు రోజుల సదస్సులో వివిధ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలతో ఏపీ ప్రభుత్వం 141 కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోనుంది. వీటి ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.12.14 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వస్తాయని, తద్వారా దాదాపు 2.46 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.మరోవైపు సదస్సు ప్రారంభానికి ముందు పవన్ కల్యాణ్‌తో నారా లోకేశ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్న పలువురు ఇన్వెస్టర్ల వివరాలను లోకేశ్ ఈ సందర్భంగా పవన్‌కు వివరించారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి చొరవ చూపుతున్న లోకేశ్‌ను పవన్ అభినందిస్తూ, రాబోయే రోజుల్లోనూ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక వృద్ధి, నూతన సాంకేతికతల భాగస్వామ్యంతో ఏపీని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం.

లవిశాఖపట్నం వేదికగా 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సులో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ పెవిలియన్, ఎంఎస్ఎంఈ పెవిలియన్‌లను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం ప్రాంగణంలోని వివిధ స్టాళ్లను నేతలు ఆసక్తిగా పరిశీలించారు.సదస్సు వేదిక వద్ద ప్రముఖులకు ధింసా, తప్పెటగుళ్లు వంటి రాష్ట్ర సంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా చంద్రబాబు, పీయూష్ గోయల్, పవన్ కళ్యాణ్ స్వయంగా డోలు వాయించి కళాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం పెవిలియన్‌లో తిరుపతి, విశాఖపట్నం, అమరావతి ఎకనమిక్ రీజియన్లతో పాటు సీఆర్డీఏ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు ఇచ్చిన డిజిటల్ ప్రజెంటేషన్‌ను కేంద్ర మంత్రికి వివరించారు. ఈ ప్రదర్శనలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమరావతి టవర్ మోడల్ అందరినీ ఆకట్టుకుంది.రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించే తోలుబొమ్మలాట, పెన్ కలంకారీ, గిరిజన కళాకృతుల స్టాళ్లను నేతలు సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కళాకారుల ప్రతిభను కేంద్రమంత్రికి సీఎం వివరించారు. అనంతరం అరకు కాఫీ స్టాల్ వద్ద నేతలు కాఫీని రుచి చూశారు. సదస్సు ప్రాంగణంలో నేతలు కాసేపు బ్యాటరీ కారులో ప్రయాణించి పరిశ్రమల పురోగతిని సమీక్షించారు. నవంబర్ 12, 13 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

రాష్ట్ర ఉత్పత్తులను ప్రపంచమంతా విస్తరించేలా చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖ సమ్మిట్ లో ఆయన ప్రసంగించారు. అమూల్(గూఎబశ్రీ) మాదిరిగా ఏదో ఒక రోజు ఆంధ్రా స్వయం అనే సంస్థ ఎదుగుతుందని ఆయన తెలిపారు. వ్యాపారరంగంలో ఏపీ మహిళలు రాణిస్తున్నారని, విభిన్న రంగాల్లోనూ ఇతరులకు ఆదర్శం కావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. సమ్మిట్‌లలో మహిళం పాత్ర మరింత పెరగాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 34 హ్యాండ్లూమ్ క్లస్టర్లు ఉన్నాయని, వాటికి ప్రాచుర్యం కల్పించేందుకు సుచిత్ర ఎల్లా సలహాదారుగా ఉన్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎస్క్రో ఖాతా ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందిస్తామని, అది కూడా ఈ రోజు నుంచే ప్రారంభిస్తున్నామని స్పష్టం చేశారు. యాక్సెస్ టూ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో రాష్ట్రం రెండో స్థానంలో ఉందని తెలిపారు. సామాజిక, ఆర్థిక భద్రతలోనూ రాష్ట్రానికి కీలక స్థానం దక్కిందన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రూ.9.89 లక్షల కోట్ల విలువైన 303 ఎంవోయూలు చేసుకుంటామని తెలిపారు. ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో రూ. 50 వేల కోట్ల పెట్టబడులు రాబట్టడమే ప్రధాన లక్ష్యమన్నారు. అంతరిక్ష రంగానికి విడిగా రూ. 25 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యమన్నారు. ఆహార శుద్ధి రంగంలో రూ. 30 వేల కోట్లు, దేశ పోర్టు సరకు రవాణాలో 20 శాతం వాటా సాధించడమే లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు.అలాగే పోర్టుల సామర్థ్యం, రైలు అనుసంధానం, నౌకా నిర్మాణ క్లస్టర్ల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ఐదోతరం యుద్ధ విమాన ప్రాజెక్టును 36 రోజుల్లో గ్రౌండింగ్ దశకు తెచ్చామన్నారు. సోలార్ తయారీలో భారీ సామర్థ్యానికి ఆమోదం తెలిపినట్లు తెలిపారు. రాష్ట్రంలో 4.6 గిగావాట్ల డేటా సెంటర్ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామన్నారు. అమరావతిలో 250 ఎకరాల్లో క్వాంటం కంప్యూటింగ్ తయారీ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అమరావతి క్వాంటం వ్యాలీ 2027 ఫిబ్రవరి 3న ప్రారంభిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.విశాఖపట్నం దేశంలోనే అత్యంత సేఫ్ సిటీ అని సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ..సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ మరోసారి జరపడం సంతోషంగా ఉందని చెప్పారు. తన ఆధ్వర్యంలోనే 8 సమ్మిట్ లు జరిపామని చెప్పారు. నిన్ననే విశాఖను స్వచ్ఛ సర్వేక్షన్ సిటీగా గుర్తించిందని అన్నారు. అంతా విశాఖకు వచ్చి అరకు కాఫీ తాగుతారని, వచ్చే ఏడాది పారిశ్రామికవేత్తలను అరకు కూడా తీసుకువెళతానని చెప్పారు.అక్కడి హాస్పిటాలిటీ, ఫుడ్ అనని పరిచయం చేస్తానని చెప్పారు. రేర్ ఎర్త్ మెటల్స్ కోసం కేంద్రం ప్రత్యేక మిషన్ ప్రారంభించిందని, వాటిని వెలికితీయడంలో ఏపీ ముందు ఉంటుందని చెప్పారు. దేశంలో ఇప్పుడు మేడిన్ ఇండియా డ్రోన్లు పనిచేస్తున్నాయని, పౌరసేవలకే కాకుండా డిఫెన్స్ సేవలకు సైతం ఏపీ డ్రోన్లనే వాడుతున్నామని అన్నారు. ప్రస్తుతం మెడిసిన్, వస్తువుల తరలింపునకే డ్రోన్స్ వాడుతున్నామని చెప్పారు.

మీ కలతోపాటు.. ఆంధ్రప్రదేశ్ కలను నిజం చేయడంలో భాగస్వాములు కండి

భరోసాతో ధైర్యంగా పెట్టుబడులు పెట్టండి.. తక్కువ సమయంలో రాష్ట్ర కలను, మీ కల

వెల్దుర్తి గ్రామ అభివృద్ధి, సంపద సృష్టే నా లక్ష్యం



వెల్దుర్తి సర్పంచ్ అభ్యర్థి బొమ్మన రమకాంత్ రెడ్డి

ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ సహకారంతో

గ్రామ రూపురేఖలు మారుస్తా

ఎంపిటీసిలు, మండల నాయకులు మరియు

కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ..

వెల్దుర్తి నజీర్, నవంబర్ 12 (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీ మద్దతుతో బొమ్మన రమకాంత్ రెడ్డి పోటీకి దిగారు. ఈ సందర్భంగా గురువారం తన అనుచరులు, పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కీర్తిశేషులు టీడీపీ సీనియర్ నాయకుడు బొమ్మన శివశంకర్ రెడ్డి కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ మీదుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు ఉత్సాహంగా సాగింది. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.అనంతరం టీడీపీ కార్యాలయంలో వెల్దుర్తి మైనార్టీ నాయకులు బొమ్మన రమకాంత్ రెడ్డికి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ గారి ఆశీస్సులతో, టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు గారి ఆదేశానుసారం వెల్దుర్తి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తాను దేశ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించానని, లివర్‌పూల్ యూనివర్సిటీలో ఎంఎస్ (టెలికమ్యూనికేషన్స్) పూర్తి చేశానని తెలిపారు. టైర్-1 నగరాల్లో ఉద్యోగం చేసిన అనుభవం ఉందని, ఆ అనుభవాన్ని గ్రామ అభివృద్ధికి ఉపయోగించాలనే సంకల్పంతో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. తన తండ్రి కీర్తిశేషులు బొమ్మన శివశంకర్ రెడ్డి గత 55 సంవత్సరాలుగా ఎలాంటి పదవులు ఆశించకుండా ప్రజల కోసం, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డారని గుర్తుచేశారు. తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. వెల్దుర్తి గ్రామ పంచాయతీకి సొంత ఆదాయ వనరులను పెంచేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తానని రమకాంత్ రెడ్డి తెలిపారు. సోలార్ విద్యుదీకరణ ద్వారా విద్యుత్ ఖర్చులను తగ్గించడం, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూర్చడం, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం, గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. గ్రామంలోని తాగునీటి సమస్యలను, పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈసారి సర్పంచ్ స్థానం ఓసీ జనరల్‌కు కేటాయించడంతో ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించి అభ్యర్థిగా బరిలో నిలిచానని తెలిపారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని చెప్పారు.వెల్దుర్తి ప్రజలందరూ తనకు మద్దతుగా నిలిచి ఆశీర్వదించాలని, సర్పంచ్‌గా భారీ మెజారిటీతో గెలిపించాలని బొమ్మన రమకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





వారానికి ఒక్కరోజు ఇన్సులిన్‌తో ఎన్నో ప్రయోజనాలు!



మధుమేహ చికిత్సలో విప్లవాత్మక మార్పులు

రోజువారీ ఇంజెక్షన్లకు ప్రత్యామ్నాయంగా

నూతన చికిత్సా విధానం

డాక్టర్ నీలవేణి, ఉస్మానియా

మెడికల్ కాలేజీ ఎండోక్రైనాలజీ విభాగాధిపతి

కర్నూలు వైద్యం, నవంబర్ 12 (సీమకిరణం న్యూస్): మధుమేహ వ్యాధి చికిత్సలో ఆధునిక వైద్య పరిజ్ఞానంతో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, గతంతో పోలిస్తే మెరుగైన మందులు, నూతన ఇన్సులిన్ ఇంజెక్షన్లు అందుబాటులోకి వచ్చాయని ఉస్మానియా మెడికల్ కాలేజీ, హైదరాబాద్ ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డాక్టర్ నీలవేణి తెలిపారు. ప్రతిరోజూ ఇన్సులిన్ తీసుకోవాల్సిన అవసరాన్ని తగ్గిస్తూ, వారానికి ఒక్కసారి తీసుకునే ఇన్సులిన్ చికిత్స అందుబాటులోకి రావడం మధుమేహ రోగులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు.ప్రపంచ మధుమేహ దినోత్సవం--2026 పురస్కరించుకొని గురువారం కర్నూలు మెడికల్ కాలేజీలోని మోర్టన్ స్కిల్ ల్యాబ్‌లో ఎండోక్రైనాలజీ విభాగం ఆధ్వర్యంలో **Early Action on Diabetes -- Transforming Insulin Therapy: Once Weekly Insulinμμ** అనే అంశంపై నిరంతర వైద్య విద్యా కార్యక్రమం **(CME)** నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన డాక్టర్ నీలవేణి మాట్లాడుతూ, నూతన ఇన్సులిన్ చికిత్సా విధానాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటు రోగుల చికిత్సా సౌలభ్యం పెరుగుతుందని వివరించారు. మధుమేహ చికిత్సలో కేవలం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడమే కాకుండా, శరీరంలోని ఇతర అవయవాలపై వ్యాధి ప్రభావం పడకుండా చూడటం కూడా వైద్యుల బాధ్యతని అన్నారు. గ్లైసెమిక్ కంట్రోల్‌తో పాటు గుండె సంబంధిత సమస్యలు, గుండెపోటు, మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే చికిత్సా విధానాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రోగులకు చికిత్సకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసి, వారి అంగీకారంతోనే చికిత్స ప్రారంభించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మధుమేహ వ్యాధిని ముందస్తుగా గుర్తించడం, సకాలంలో చికిత్స ప్రారంభించడం ఎంతో కీలకమని తెలిపారు. ఆధునిక వైద్య పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవడం ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించవచ్చన్నారు. వారానికి ఒకసారి ఇన్సులిన్ తీసుకునే నూతన విధానం రోజువారీ ఇంజెక్షన్ల భారాన్ని తగ్గించి, చికిత్సను సులభతరం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. కర్నూలు మెడికల్ కాలేజీ ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు వారానికి ఒకసారి ఇచ్చే ఇన్సులిన్ పనితీరు, దాని దీర్ఘకాలిక ప్రభావం, హెచ్‌బీఏ1సీ **(HbA1c)** స్థాయిల తగ్గింపులో దాని పాత్ర, హైపోగ్లైసీమియా (రక్తంలో చక్కెర స్థాయిలు ప్రమాదకరంగా తగ్గడం) వంటి అంశాలను శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా వివరించారు. రోజువారీ ఇన్సులిన్ చికిత్సతో పోలిస్తే వారానికి ఒకసారి ఇచ్చే విధానం రోగుల చికిత్సా సౌలభ్యాన్ని, మందులను క్రమం తప్పకుండా తీసుకునే అలవాటును మెరుగుపరిచే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఈలు, వైస్ ప్రిన్సిపల్, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ శ్రీరాములు, ఎండోక్రైనాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల పీజీ వైద్యులు, వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు.





వెల్దుర్తి సర్పంచ్ అభ్యర్థిగా బొమ్మన రమకాంత్ రెడ్డి





కీర్తిశేషులు బొమ్మన శివశంకర్ రెడ్డి

సేవలు వెల్దుర్తి ప్రజలకు చిరస్మరణీయం

తండ్రి ఆశయాలతో ప్రజాసేవ కొనసాగిస్తున్న రమకాంత్

రెడ్డిని గెలిపించండి -- టీడీపీ నాయకులు

వెల్దుర్తి నజీర్, నవంబర్ 12 (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బొమ్మన రమకాంత్ రెడ్డి పోటీ చేస్తున్నట్లు టీడీపీ నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం వెల్దుర్తిలోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీర్తిశేషులు బొమ్మన శివశంకర్ రెడ్డి చేసిన సేవలను నాయకులు గుర్తుచేసుకుంటూ, ఆయన తనయుడు బొమ్మన రమకాంత్ రెడ్డిని సర్పంచ్‌గా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి చేసే నాయకత్వం అవసరం : ఉస్మాన్

ఈ సందర్భంగా టీడీపీ మైనార్టీ నాయకుడు ఉస్మాన్ మాట్లాడుతూ.. వెల్దుర్తిలో గతంలో ఎంతోమంది సర్పంచులుగా పనిచేసినప్పటికీ గ్రామ అభివృద్ధికి ఆశించిన స్థాయిలో కృషి చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. కొందరు పదవులను కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారే తప్ప గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించలేదని వ్యాఖ్యానించారు. స్వార్థ ప్రయోజనాల కంటే గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే నాయకత్వం వెల్దుర్తికి అవసరమని అన్నారు.



శివశంకర్ రెడ్డి బతికుంటే ఎన్నిక ఏకగ్రీవమయ్యేది : ఎంపీటీసీ మాసపోగు బజారి

అనంతరం టీడీపీ నాయకుడు బజారి మాట్లాడుతూ.. కీర్తిశేషులు బొమ్మన శివశంకర్ రెడ్డి జీవించి ఉంటే వెల్దుర్తి సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమయ్యే పరిస్థితి ఉండేదని అభిప్రాయపడ్డారు. ఆయన ఏనాడూ ఏ వర్గాన్ని విమర్శించకుండా, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సహాయ సహకారాలు అందించిన గొప్ప నాయకుడని కొనియాడారు. సొంత ఆస్తులను సైతం అమ్ముకుని రాజకీయాల్లో కొనసాగిన వ్యక్తి బొమ్మన శివశంకర్ రెడ్డి అని, ఎవరి దగ్గరా చేయి చాచకుండా తన సొంత వనరులతో ప్రజలకు సేవ చేశారని గుర్తుచేశారు. ఆయన చేసిన సేవలు వెల్దుర్తి ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారు.

తండ్రి బాటలో తనయుడి ప్రజాసేవ

కీర్తిశేషులు బొమ్మన శివశంకర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ఆయన తనయుడు బొమ్మన రమకాంత్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని నాయకులు తెలిపారు. గ్రామంలో ఎవరికైనా సమస్య ఎదురైతే వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి అని పేర్కొన్నారు. తండ్రి చూపిన సేవా మార్గంలో నడుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రమకాంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. వెల్దుర్తి గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి బొమ్మన రమకాంత్ రెడ్డి వంటి సేవాభావం కలిగిన నాయకుడి అవసరం ఎంతో ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బొమ్మన రమకాంత్ రెడ్డికి ప్రజలు తమ విలువైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల వేళ పోలీసుల నిఘా

ముమ్మర వాహన తనిఖీలు!

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి : ఎస్సై నాగార్జున

ప్యాపిలి, నవంబర్ 12 (సీమ కిరణం న్యూస్): రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్యాపిలి పోలీసులు అప్రమత్తమయ్యారు. డోన్ నియోజకవర్గ పరిధిలోని ప్యాపిలి పట్టణంలోని బనగానపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఎస్సై నాగార్జున ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని హెచ్చరించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం ప్రమాదకరమని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగార్జున హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.



ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమం



ఆత్మకూరు, నవంబర్ 12, (సీమకిరణం న్యూస్) : ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలని ఆత్మకూరు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డి ఎల్ డి వో) రమణయ్య పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఆత్మకూరు డివిజన్ పరిధిలోని ఆత్మకూరు, ఉదయగిరి, వెంకటగిరి నియోజకవర్గాలకు చెందిన 9 మండలాల స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులకు, నామినేషన్ల ప్రక్రియ పై శిక్షణను మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. నామినేషన్ల ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వారికి అవగాహన కల్పించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూట్ ని, అప్పీలు వంటి అంశాలపై స్థానికంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి తెలియజేశారు. అభ్యంతరాలు ఉంటే ఆర్డిఓకు అపీళ్లు చేసుకునేందుకు అభ్యర్థులను సూచించాలని వాటిని ఆర్డిఓ స్థాయిలో పరిష్కరించి చివరగా పోరులో నిలిచిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పఠాన్ రఫీ ఖాన్ తో పాటు పలువురు ఎంపీడీవోలు, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.....

ఈసీఐ నేరం ఒప్పుకొన్నా న్యాయం జరిగేనా?

ఓటర్ మహాశయులకు, ముఖ్యంగా ఓటర్ జాబితాల నుంచి పేర్ల తొలగింపు బాధితులకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) దీపావళి కానుక నొకదాన్ని ఇచ్చింది. పండుగకు రెండు రోజుల ముందు జారీ చేసిన ఆదేశంలో-- సర్ ప్రక్రియ అమలు ఇంకా అధికారికంగా పూర్తికాని ఏడు రాష్ట్రాలలోని ఓటర్లకు రాయితీలు కల్పించింది. తద్వారా సర్ వ్యతిరేక ఉద్యమకారులు చేస్తున్న విధానపరమైన డిమాండ్లలో చాలావాటిని ఈసీఐ అంగీకరించింది. సమస్యేమిటంటే ఓటర్ జాబితాల నుంచి పేర్ల తొలగింపునకు గురైన ఓటర్లలో కొద్దిమందికి మినహా అందరికీ దీపావళి డిస్కౌంట్ వోచర్ గడువు ముగిసిపోయింది. నిజం చెప్పాలంటే ఈసీఐ ఆదేశం తన నేరాన్ని అంగీకరించడమే. సర్ పేరిట ఓటర్ జాబితాల నుంచి కోట్లాది ఓటర్ల పేర్లను న్యాయవిరుద్ధంగా తొలగించడమే ఆ అపరాధం. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలు బహిర్గతమవడం దరిమిలా విధానపరమైన అవకతవకల విషయమై ఈసీఐ వైఖరిలో మార్పు చోటుచేసుకున్నది.ఏడు రాష్ట్రాల-- ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణ, నాగాలాండ్-- ఎన్నికల ప్రధానాధికారులకు ఈ నెల 6న భారత ఎన్నికల సంఘం రాసిన లేఖ సర్ విషయంలో ఆ రాజ్యాంగ సంస్థ బహిరంగంగా తన నిర్ణయాలను వెనక్కి తీసుకోవడంలో ఒక అత్యంత ముఖ్యమైన ఘట్టం. ఆ ఏడు రాష్ట్రాల ముసాయిదా సర్ ఓటర్ జాబితాల నుంచి పేర్ల తొలగించిన 4.52 కోట్ల మంది ఓటర్లకు అనేక ఉపశమనాలను కల్పించింది. అఖిల భారత స్థాయిలో ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డూప్లికేట్' కారణాలతో మొత్తం 13.3 కోట్ల మంది పేర్లను తొలగించడం జరిగింది. ఇప్పుడు ప్రస్తావిత ఏడు రాష్ట్రాలలో ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు నిర్దేశించిన గడువును కూడా రద్దు చేశారు. గడువులోగా ఆ ఫారాలను సమర్పించలేకపోయినవారు ఇప్పటికీ వాటిని సమర్పించే వెసులుబాటు ఉన్నది. నివాసం మారినవారు ఫారం--6 సమర్పించడంలో ఉన్న ప్రయాసలకు లోనుకావలిసిన అవసరం లేదు. తమ కొత్త చిరునామా వివరాలను తప్పనిసరిగా తెలియజేయాలి. అలాగే మురికివాడల తొలగింపు వంటి కారణాల వల్ల ఇళ్లు కోల్పోయినవారూ ద్రువపత్రాల కోసం అధి కారుల చుట్టూ తిరగడం వంటి ప్రయాస పడనవసరం లేదు. బీఎల్ఓలే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదికను సమర్పిస్తే వారి పేర్లను కూడా ఓటర్ల జాబితాలో చేర్చేలా ఈసీఐ వీలు కల్పించింది. ఈసీఐ ఆదేశంలో విస్తృత ప్రభావం చూపే రెండు ఉపసంహరణలు అంతర్భూతంగా ఉన్నాయి. ఇప్పటివరకూ ఓటర్ల జాబితాల నుంచి అన్యాయంగా తొలగించిన ఏ ఓటర్ పేరు అయినా తిరిగి జాబితాలోకి రావడానికి ఒకే ఒక మార్గం ఉందని ఈసీఐ పట్టుబడుతూవచ్చింది. తాను 'కొత్త ఓటర్'నని తప్పుగా ప్రకటించి ఫారం--6 నింపి సమర్పించాలి. సదరు ఓటర్‌కు ఒక కొత్త ఓటర్ ఫోటో గుర్తింపుకార్డు నెంబర్‌ను కేటాయిస్తారు. ఈ నెంబర్‌తోనే జాబితాలో అతడి పేరును చేర్చుతారు. సదరు ఓటర్ల దరఖాస్తులను ఓటర్ల నమోదు నిబంధనలలోని రూల్ 21(1) ప్రకారం అధికారులు పరిశీలిస్తారు. పొరపాటున లేదా అజాగ్రత్తగా వదిలివేసిన పేర్లను చక్కదిద్దేందుకు ఈఆర్ఓలు తగుచర్యలు తీసుకుంటారు. మరో మార్పు ఏమిటంటే ఓటర్ జాబితాలలో పేర్లను తిరిగి చేర్చిన వారికి పాత ఓటర్ ఫోటో గుర్తింపుకార్డు నెంబర్‌ను ఇవ్వాలని ఈసీఐ నిర్దేశించింది. ఇది స్వాగతించవలసిన విషయం. ఈ రెండు మార్పులు భారత ఎన్నికల సంఘం వైఖరిలో వచ్చిన మార్పులను స్పష్టం చేస్తున్నాయి.సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలతో ఈసీఐకి తనపై విమర్శలలో వాస్తవికతను గ్రహించడం అనివార్యమయింది. ఢిల్లీలో సర్ ప్రక్రియ తీరుతెన్నులను ప్రశ్నిస్తూ సమాచార హక్కు కార్యకర్తలు అంజలి భరద్వాజ్, అమృతా జోహ్రి దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా 'ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డూప్లికేట్' (ఏఎస్‌డీడీ) జాబితాలో ఉన్నవారిని ఫారం 6ను నింపమనడం 'పొరపాటు', 'అసమంజ సత్వం' అవుతుందని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'ఓటర్ జాబితా నుంచి తొలగించిన వ్యక్తులను మళ్లీ ఫారం 6 నింపి కొత్త ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవాలని నిర్దేశించడం తప్పుకాదా? ఒక ఓటర్ తన నివాసాన్ని మార్చుకుంటే ఆ కొత్త చిరునామా వివరాలను మాత్రమే తెలియజేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు? ఎన్యుమరేషన్ ఫారాలను నిర్దేశిత గడువులోగా సమర్పించలేదని ఓటర్ జాబితాల నుంచి తొలగింపునకు గురైన వ్యక్తులు, ఆ తరువాత అదే ఫారాలను సమర్పించే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు?' అంటూ ఈసీఐని నిశితంగా ప్రశ్నించింది. సర్ జాబితా నుంచి తొలగించిన ఏఎస్‌డీడీ కేటగిరీ ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం లేదా ఫారం--8 ద్వారా ఓటర్ జాబితాలో తమ పేరు తిరిగి నమోదు చేసుకునేందుకు అనుమతించాలని ఈసీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది.సుప్రీంకోర్టు అభ్యంతరాలు, ఆదేశాలకు ఈసీఐ చురుగ్గా ప్రతిస్పందించలేదు. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేసింది. పైగా ఒక విద్వారమైన వివరణ జారీ చేసింది. సర్ ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైనవారు ఫారం--6ను సమర్పించడం ద్వారా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఈసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం సాగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైనవారు ఫారం--6తో పాటు మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నామన్న ధ్రువీకరణ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. 'పాత ఓటర్లు ఫారం--6 సమర్పించినట్టయితే వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద చర్యలు తీసుకోవడం ఉండదు. కేవలం చట్టవిరుద్ధంగా, తప్పుడు ధ్రువీకరణలు ఇచ్చినవారే చర్యలు ఎదుర్కోవలసివస్తుంది' అని కూడా ఈసీఐ తన వివరణలో స్పష్టంగా పేర్కొంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే, మీరు తప్పుడు ధ్రువీకరణలు ఇస్తున్నారన్న వాస్తవం మాకు తెలుసు. అయినప్పటికీ మిమ్ములను నిబంధనల ప్రకారం శిక్షించం అని ఈసీఐ అభయమిచ్చింది!ఈసీఐ వైఖరిలో మార్పు సర్ వ్యతిరేక ఉద్యమానికి ఒక నైతిక విజయమే. భారత ఎన్నికల సంఘం పాత తరహాలో ప్రతి ఓటరునూ కలుపుకు వెళ్లే సానుకూల వైఖరితో మాట్లాడుతోంది. ఏమైతేనేం, సర్ లోపభూయిష్టంగా ఉన్నదన్న వాస్తవాన్ని ఈసీఐ గుర్తించింది, అంగీకరించింది. అయితే సర్ ప్రక్రియ అమలు ఇప్పటికే పూర్తయిన రాష్ట్రాల్లోని ఓటర్లకు ఈ కొత్త విధానాలను ఉపయోగించుకునేందుకు ఎందుకు అవకాశమివ్వడం లేదు? అన్నది జవాబు లేని ప్రశ్న. ఢిల్లీలో కంటే బెంగళూరులోనే ఎక్కువ మంది ఓటర్ల పేర్లను ఓటర్ జాబితాల నుంచి తొలగించారు. ఈసీఐ సరికొత్తగా కల్పించిన ఉపశమనాల నుంచి బెంగళూరు ఓటర్లు ఎందుకు లబ్ధి పొందడం లేదు? అసలు సర్ జాబితాల నుంచి పెద్ద ఎత్తున తొలగింపులు జరిగిన ఓటర్ జాబితాల ప్రాతిపదికన అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాటేమిటి? ఆ రాష్ట్రాలలో సర్ వాస్తవంగా పూర్తయింది.

డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు



డోన్ టౌన్, నవంబర్ 12,(సీమ కిరణం న్యూస్): మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు ఆరు రోజుల జైలు శిక్ష విధించింది. డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో డోన్ టౌన్, వైయస్సార్ నగర్ చెందిన నాదెండ్ల నారాయణ (37)ను స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్. నూరుల్లా విచారించి ఆరు రోజుల జైలు శిక్ష విధిస్తూ గురువారం తీర్పు వెల్లడించారు. పోలీసులు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడంతో వాహనదారులతోపాటు ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలుగుతుందని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్కు పాల్పడితే కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని, జరిమానాతోపాటు జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు వడపనరని సూచించారు

ఆత్మకూరులో ఘోర రోడ్డు ప్రమాదం

ఆత్మకూరు, నవంబర్ 12 (సీమకిరణం న్యూస్) : ఆత్మకూరు సమీపంలో నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాదు నుండి నెల్లూరుకు వస్తున్న లారీ కృష్ణపట్నం పోర్టు నుండి పొద్దుటూరుకు వెళ్తున్న సిమెంట్ బంకర్ వాహనం రెండు ఎదురుగా ఢీకొనగా ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా ఆత్మకూరు ఎస్ఐ జంపానీ కుమార్ తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మగర్ధహ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అలీ (42) గా గుర్తించారు. సిమెంట్ రా మెటీరియల్ తో నెల్లూరు కృష్ణపట్నం పోర్టు నుండి పొద్దుటూరుకు వెళ్తూ ఉండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనాలను తొలగించి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ప్రమాద ప్రాంతాన్ని ఆత్మకూరు డిఎస్పి వెంకటేశులు, సిఐ గంగాధర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాములు పరిశీలించారు.

ఎముకలకు బలమిద్దాం!



జీవనశైలిలో మార్పులు, ఆహారంలో పోషకాలు లోపించడం, ఇతర కారణాల వల్ల నడి వయసులోనే ఎన్నెన్నో రుగ్మతలు పలకరిస్తున్నాయి. యుక్త వయసులోనే కీళ్ల నొప్పుల బారినపడుతున్నారు. విటమిన్ డి, క్యాల్షియం లోపంతో చాలామంది ఎముకలకు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఎముక నిర్మాణంలో క్యాల్షియం ఎంత ముఖ్యమో విటమిన్ డి అంతే ముఖ్యమైనది. ఈ రెండూ సరిపడా అందితేనే ఎముకలు పటిష్టంగా ఉంటాయి. ఆహారం ద్వారా శరీరంలోకి చేరిన క్యాల్షియం ఎముకకు చేరాలంటే విటమిన్ డి కీలక పాత్ర పోషిస్తుంది. క్యాల్షియంను చేర్చే క్రమంలో విటమిన్ డి ఒక వాహకంలా పనిచేస్తుంది. విటమిన్ డి తగినంత లేకుంటే ఆహారం, సప్లిమెంట్స్ ద్వారా ఎంత క్యాల్షియం తీసుకున్నా వ్యర్థమవుతుంది. అందుకే క్యాల్షియంతో పాటు విటమిన్ డి కూడా శరీరానికి అందించాలి. నిజానికి మన చర్మంలో క్రియారహిత రూపంలో విటమిన్ డి ఉంటుంది. ఎప్పుడైతే సూర్యరశ్మి తగులుతుందో అప్పుడు డి విటమిన్ యాక్టివ్ అవుతుంది. అందుకే ప్రతి రోజు ఉదయం పూట కనీసం గంట సేపు ఎండ తగిలేలా చూసుకోవాలి.

బలహీనం కావడం వెనుక..

శరీరంలో క్యాల్షియం, విటమిన్ డి తగ్గటం
అధిక బరువు, వ్యాయామం లేకపోవటం
మద్యపానం, ధూమపానం దురలవాట్లు
సూర్యరశ్మి సోకకుండా ఉండటం
పోషకాహార లోపం

నివారణ ఇలా..

చిన్న వయస్సు నుంచే జాగ్రత్త పడాలి ప్రతి రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి ఉదయం 8 గంటల లోపు సూర్యరశ్మి సోకేలా జాగ్రత్తపడాలి మద్యపానం, ధూమపానం లాంటి వ్యసనాలకుదూరంగా ఉండాలి క్యాల్షియం, విటమిన్ డి ఉన్న ఆహారం తీసుకోవాలి క్యాల్షియం ఉండే పదార్థాలుపాలకూర, కరివేపాకు, క్యారెట్, నువ్వులు, గడ్డు, సోయాబీన్స్, బాదం, బ్రకోలీ, పాలు, పెరుగు, క్యాబేజీ, నారింజ, చిరు ధాన్యాలు.

విటమిన్ డి ఉండే పదార్థాలు

చేపలు, చేప నూనెలు, గుడ్డు పచ్చసొన, చీజ్, కాలేయం, పుట్టగొడుగులు, పాలు, పెరుగు, పాల ఉత్పత్తులు, సూక్ష్మ పోషకాలు కలిసిన నూనెలు, చిరుధాన్యాలు, నువ్వులు.

సత్యనిష్ఠ.. ఏకైక మార్గం



'భావనమే' జీవనం. జీవ దేహం కేవలం ఒక ఉపకరణం. ఇంద్రియ గ్రహణం, ప్రజ్ఞ, ఉద్వేగాలు, అభ్యాసం, అస్తిత్వరూపం, నిర్ణయాలు, పట్టుదల, అనుభూతి విస్తృతి.. అన్నీ భావప్రపంచమే. అయితే .. ఈ భావప్రపంచం సత్య, శాంత, స్పష్ట సమర్థతతో, సుసంస్కారంతో సాగాలంటే.. శరీరం సంతులిత సమర్థతతో పనిచేస్తూ ఆరోగ్యంగా ఉండటం అత్యవసరం. కానీ, తగినంత ఆరోగ్యంగా ఉన్నవారిలో కూడా చాలావరకు భావప్రపంచం సమర్థతతో పనిచేయకపోవడం కీలకమైన సమస్య. అందులోనూ అధికారం, ధనం, విద్య (మేధస్సు) ఉన్నవారిలో ఈ దోషం ఉండటం సమాజానికి ప్రబలమైన సమస్య. భావప్రపంచాన్ని సంస్కారబలంతో నడుపగలిగింది సదా 'సత్యనిష్ఠ'. సత్యజీవనం.. విద్య. అసత్య జీవనం.. అవిద్య. దైనందిన మానవ జీవనం సత్యాసత్యాల 'మిశ్రమం'. 'సమానతా భావమయమైన' సరళజీవనం, సమష్టి శాంతి, నిర్భయత, ఆరోగ్యం, కృషి, పరస్పర ఆదరణ, ఆధ్యాత్మిక సాధన, సంతృప్తి, ఆనందానుభవం ఇవన్నీ అనివార్యంగా సత్యాన్ని ఆశ్రయించి సాగుతుంటాయి. 'ఆధిక్యతాభావమయమైన' సంపద్గత జీవనం, కాంక్ష , ప్రకృతిశోషణ, ఘర్షణ, హననం, ఆక్రమణ, ప్రాణనష్టం, భయం ఇవి అసత్యాన్ని ఆశ్రయించి సాగుతాయి. మానవ 'జీవితాన్ని శాసించవలసిన సత్యాలు ఇవి..

వ్యక్తిస్థాయిలో..

'యద్భవ్యం తన్నశ్యం'– కనిపించే 'పదార్థజగత్తు' ఏ మినహాయింపు లేకుండా%% ఎప్పటికైనా కాలం మింగేసేదే. లోకంలో అందరూ మరణించినట్లే నేనూ పోతానుబీ నేను నా పూర్వీకులను గుర్తుచేసుకోనట్లే, తరువాతి కాలంలో నన్ను ఎవరూ తలచుకోరు.. అన్న బలమైన స్పృహతో సహజంగా జీవించడం.నేను, నా గొప్పతనం ఎంతోమంది సహాయ సహకారాల వల్ల రూపుదిద్దుకున్నదే కానీ, కేవలం నా కృషివల్ల కాదు అన్న ఎరుక కలిగి కృతజ్ఞతతో జీవించడం.ఎన్ని గొప్పపనులు చేసినా.. దైవం (ప్రకృతి) ప్రసాదించిన విశిష్టతతో తాను నిర్వహించిన ధర్మంగానే భావిస్తూ.. సామాన్యులతో తాదాత్మ్యత వదులుకోకుండా ఉండటం.

సామాజిక స్థాయిలో..

పంచభూతాలు మానవ సృష్టికాదు కాబట్టి.. ఏ వ్యక్తులకూ వాటిపై సొంత ఆస్తిగా వాదుకునే హక్కు ఉండని వ్యవస్థను ఏర్పాటు చేసుకునే నిష్ఠ కలిగి ఉండటం. ఏ సమాజాలకు సాంస్కృతికమైన ఏ విశిష్టతలు ఉన్నా మౌలిక స్థాయిలో అహింస, ఆత్మీయత అందరికీ ఉండి తీరవలసిందన్న స్పృహ కలిగి ఉండటం. ఎవరి మత విశ్వాసాలూ, దైవాలూ, ఆచారాలూ, లోకాలూ వారికున్నా %% అందరి 'మౌలిక చైతన్యం' ఒక్కటే అన్న స్పృహతో పరస్పర నిర్ద్వేషంతో, ఆదరణతో జీవించాలన్న నిశ్చయబలం.

మళ్లీ 30 విమానాలకు బాంబు బెదిరింపు ఇండిగో
విమానాలు మిడిల్ ఈస్ట్ దేశాలకు మళ్లింపు..!



విమానాలకు బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. ఇటీవల వరుసగా విమానాల్లో బాంబు ఉందంటూ ఫోన్లు, సోషల్ మీడియా పోస్టుల్లో పేర్కొనడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. తాజాగా దేశీయ విమానయాన సంస్థలు నిర్వహిస్తున్న జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులకు దాదాపు 30కిపైగా బాంబు బెదిరింపులు వచ్చాయి. సోమవారం రాత్రి నుంచి 30కిపై బెదిరింపులు వచ్చాయని అధికార వర్గాలు తెలిపాయి. బెదిరింపుల నేపథ్యంలో జెడ్డాకు వెళ్లాల్సిన మూడు ఇండిగో విమానాలను సౌదీ అరేబియా, ఖతార్ విమానాశ్రయాలకు మళ్లించారు. ఇండిగో, విస్తారా, ఎయిర్ ఇండియా విమానాలకు బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. గతవారం రోజుల్లో భారతీయ విమానయాన సంస్థలు నిర్వహిస్తున్న 120కిపైగా విమానాలకు బెదిరింపులు వచ్చాయి. పది ఇండిగో విమానాలకు హెచ్చరికలు అందినట్లు ఎయిర్‌లైన్ ప్రతినిధి ఒకరు మంగళశారం తెలిపారు. బెంగళూరు %-% జెడ్డా (6%జు% 77) విమానం దోహాకు, కోజికోడ్ %-% జెడ్డా (6%జు% 65) విమానం రియాద్, ఢిల్లీ %-% జెడ్డా విమానం (6%జు% 63) మదీనాకు మళ్లించారు. ఈ మూడు విమానాలను మిడిల్ ఈస్ట్ దేశాలకు మళ్లించారు. వీటితో పాటు ఢిల్లీ %-% దమ్మాం, ఇస్తాంబుల్ %-% ముంబయి, ఇస్తాంబుల్ %-% ఢిల్లీ, మంగళూరు %-% ముంబయి, అహ్మదాబాద్ %-% జెద్దా, హైదరాబాద్ %-% జెద్దా, లక్నో నుంచి పుణే విమానాలకు బెదిరింపులు వచ్చాయని ప్రతినిధి పేర్కొన్నారు. బెదిరింపుల నేపథ్యంలో ప్రోటోకాల్ మేరకు సంబంధిత అధికారులు అప్రమత్తమయ్యారని ఎయిర్ ఇండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. విస్తారా ప్రతినిధి మాట్లాడుతూ సోమవారం పలు విమానాలకు సోషల్ మీడియాలో భద్రతా బెదిరింపులు వచ్చాయని చెప్పారు. ఆయా బాంబు బెదిరింపుల్లో ఎలాంటి వాస్తవం లేదని తేలింది. వరుసగా బెదిరింపుల నేపథ్యంలో అటు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడంతో పాటు ఇటు వియానయాన సంస్థలకు సైతం పెద్ద తలనొప్పిగా మారింది. బెదిరింపులను తీవ్రంగా పరిగణించనున్నట్లు పౌర విమానయానశాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులను నో ఫ్లై జాబితాలో చేర్చనున్నారు. విమానాలను పేల్చివేస్తామని బెదిరించే వారిని కఠినంగా శిక్షించేలా ఎయిర్‌క్రాఫ్ట్ సెక్యూరిటీ రూల్స్‌లో మార్పులు చేసేందుకు సైతం యోచిస్తున్నారు.

సీతమ్మ తాండలో ఎక్సైజ్ దాడులు:
650 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం, ఒకరి అరెస్ట్









డోన్ టౌన్, నవంబర్ 12,(సీమ కిరణం న్యూస్): డోన్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సి.ఐ జఫ్రుల్లా ఆధ్వర్యంలో ప్యాపిలి మండలం, సీతమ్మ తాండ కొండ ప్రాంతంలో ఎక్సైజ్ సిబ్బంది విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 650 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు.అనంతరం గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో ఒక వ్యక్తి వద్ద 10 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్ట్ చేశారు. అతడిని డోన్ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు.తదుపరి సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ముగ్గురు వ్యక్తులను డోన్ తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ (హాజరు) చేయడం జరిగింది. డోన్ స్టేషన్ పరిధిలోని డోన్, ప్యాపిలి, బేతంచర్ల మండలాల్లో నాటు సారాయి, అక్రమ మద్యం మరియు ఇతర మత్తు పదార్థాల రవాణా జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు సీఐ జఫ్రుల్లా తెలిపారు.ఈ దాడుల్లో ఎస్సైలు పి. దౌలత్ ఖాన్, ఓ. సోమశేఖర్, ట్రైనీ ఎస్సైలు ఏ. వెంకటేశ్వర్లు, ఎం. అన్వేష్, హెడ్ కానిస్టేబుళ్లు కె. నాగరాజు, సుధాకర్ రెడ్డి, శేషన్న, కానిస్టేబుళు రంగస్వామి, పార్వతి, చిన్న కృష్ణ, ఉమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో టీడీపీ సీనియర్ నేత
బొమ్మన శివశంకర్ రెడ్డి కుటుంబానికి అండగా నిలవాలి





పార్టీ కోసం సర్వస్వం కోల్పోయిన శివశంకర్ రెడ్డి కుటుంబానికి తగిన గుర్తింపునివ్వాలి

మాజీ మండల అధ్యక్షుడు బలరాం గౌడ్

వెల్దుర్తి సర్పంచ్ బరిలో బొమ్మన రమకాంత్ రెడ్డి

వెల్దుర్తి సర్పంచ్ అభ్యర్థి బొమ్మన రమాకాంత్ రెడ్డికి భారీ మెజార్టీ ఇవ్వాలని టీడీపీ నాయకుల విజ్ఞప్తి!



వెల్దుర్తి నజీర్, నవంబర్ 12 (సీమకిరణం న్యూస్): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి, ఎలాంటి పదవులు ఆశించకుండా సేవలందించిన కీర్తిశేషులు బొమ్మన శివశంకర్ రెడ్డి కుటుంబానికి పార్టీ అండగా నిలవాలని వెల్దుర్తి టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ పిలుపునిచ్చారు. వెల్దుర్తి సర్పంచ్ ఎన్నికల్లో బొమ్మన శివశంకర్ రెడ్డి తనయుడు బొమ్మన రమకాంత్ రెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది నాయకులు అధికారం ఉన్నప్పుడు పార్టీలో ఉంటూ, ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు పార్టీకి దూరమవుతున్నారని విమర్శించారు. అయితే కీర్తిశేషులు బొమ్మన శివశంకర్ రెడ్డి మాత్రం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీతో అనుబంధాన్ని కొనసాగించారని గుర్తుచేశారు. 1993లో కొంతకాలం మినహా తిరిగి టీడీపీలోనే కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. ఎంతోమంది ఇన్‌చార్జులు, ఎమ్మెల్యేలు మారినా తాము మాత్రం కేఈ కుటుంబం వెంటే ఉన్నామని, 2009 నుంచి ఆ కుటుంబంతో తమ రాజకీయ అనుబంధం కొనసాగుతోందని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసిన పెద్దలు శివశంకర్ రెడ్డి ఎప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని, తన సొంత ఆస్తులను అమ్ముకుని సైతం రాజకీయాల్లో కొనసాగారని భావోద్వేగంగా వివరించారు. 2007లో ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని పార్టీ నాయకులు కోరడంతో శివశంకర్ రెడ్డి తన ఆస్తులు అమ్ముకుని ఎన్నికల్లో పోటీ చేశారని, ఆ ఎన్నికల్లో ఓటమి ఎదురైందని గుర్తుచేశారు. 2012లో సొసైటీ ఎన్నికల సమయంలోనూ రాజకీయ పరిణామాల కారణంగా ఆయనకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2013 సర్పంచ్ ఎన్నికల్లోనూ పార్టీ సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా మరో వ్యక్తికి మద్దతు ఇవ్వడంతో తాము ఆర్థికంగా నష్టపోయామని తెలిపారు. 2002 నుంచి తాను శివశంకర్ రెడ్డితో కలిసి రాజకీయ ప్రయాణం చేస్తున్నానని, ఆయన తనను సొంత తమ్ముడిలా చూసుకున్నారని బలరాం గౌడ్ గుర్తుచేసుకున్నారు. గతంలో వ్యక్తిగత విభేదాలు, గొడవలు, కోర్టు కేసులతో జీవితం గడిపిన తాను శివశంకర్ రెడ్డి సూచనతో వాటన్నింటినీ పక్కనపెట్టి గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలని, ప్రశాంతమైన వాతావరణం నెలకొనాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆయన మార్గదర్శకత్వంలోనే ప్రజల మధ్య ఐక్యత కోసం పనిచేస్తున్నానని చెప్పారు. 2019 నుంచి 2024 వరకు పార్టీకి కొంతమంది దూరమైనప్పటికీ తాము మాత్రం పార్టీని వీడకుండా ప్రతిపక్షంలోనూ కార్యకర్తలను సమీకరించి, ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నామని పేర్కొన్నారు. అధికారం ఉన్నప్పుడు పదవులు, అవకాశాల కోసం ముందుకు వచ్చేవారు, పార్టీకి కష్టకాలం వచ్చినప్పుడు ఎందుకు దూరమయ్యారని ప్రశ్నించారు.

రమకాంత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం

వెల్దుర్తి గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమక్షంలో బొమ్మన రమకాంత్ రెడ్డికి తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని బలరాం గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ సహకారం ఉందని, ఆయన మద్దతుతోనే తాము ముందుకు సాగుతున్నామని తెలిపారు. గ్రామంలో పార్టీ ఐక్యతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, సర్పంచ్ ఎన్నికల్లో రమకాంత్ రెడ్డికి సహకరించాలని టీడీపీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

శివశంకర్ రెడ్డి వారసత్వాన్ని కొనసాగించాలి

అనంతరం మాట్లాడిన మరో నాయకుడు బలరాం గౌడ్ అనుభవాన్ని, కీర్తిశేషులు శివశంకర్ రెడ్డి రాజకీయ ప్రయాణాన్ని గుర్తుచేస్తూ ఆయన కుటుంబానికి జరిగిన ఆర్థిక, రాజకీయ నష్టాల గురించి వివరించారని పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదురైనా పార్టీని వీడకుండా ప్రతిపక్షంలోనూ పార్టీ కోసం పనిచేసిన నాయకుడి కుమారుడు ఇప్పుడు ప్రజల ముందుకు వచ్చారని తెలిపారుతండ్రి ఆశయాలు, సేవాభావాన్ని కొనసాగించేందుకు ముందుకొచ్చిన బొమ్మన రమకాంత్ రెడ్డిని గ్రామ ప్రజలు ఆశీర్వదించి, సర్పంచ్‌గా భారీ మెజారిటీతో గెలిపించాలని బలరాం గౌడ్ కోరారు. కీర్తిశేషులు బొమ్మన శివశంకర్ రెడ్డి పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి, ఆయన కుటుంబానికి తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నది తమ ఆకాంక్ష అని ఆయన తన ప్రసంగంలో స్పష్టం చేశారు.

దత్తుడిమాటే.. మాబాట..

సనాతన ఆధ్యాత్మిక ప్రవాహంలో అవధూత సంప్రదాయం నిరంతర స్రవంతి. ఆ సజీవ జలధారకు పరమశివుడు జన్మస్థలమైతే.. త్రిమూర్తి అంశతో జన్మించిన దత్తాత్రేయుడు సంగమ క్షేత్రం. దత్త సంప్రదాయాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్న సిద్ధ పురుషులు అవధూత దత్తపీఠం వ్యవస్థాపకులు గణపతి సచ్చిదానంద స్వామివారు. సమాజం మారాలి. తన ఇల్లూ, ఒళ్లూ దగ్గరికి వచ్చేసరికి అందరూ అప్రమత్తతగా ఉంటారు. జాగ్రత్తగా చూసుకొంటూ ఉంటున్నారు కదా! అలాగే సంఘమనే ఇల్లు మనది అని ప్రతిఒక్కరూ అనుకోవాలి. అప్పుడే రోగాలు రావు. సమస్యలు రావు. దుర్మార్గులు దాడి చెయ్యటానికి అవకాశం ఉండదు. క్రమక్రమంగా 'నాది' అనేది విడిచి 'మనది' అనేది పెంచుకోవాలి. ఆయన పలుకు మధురం. ఆయన గానం అమృతం. కఠోపనిషత్తును కూడా సులభంగా అర్థమయ్యేలా అనుగ్రహిస్తారు. కఠిన పరిస్థితుల్లో ఉన్న భక్తులకు ఔదుంబర వృక్షమై నీడనిస్తారు. అవధూత సంప్రదాయానికి ఆలవాలం స్వామి హృదయం. అంతుబట్టని దత్త తత్త్వానికి భాష్యం వారి వదనం. దత్త మార్గాన్ని ఉపదేశిస్తూ%% సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ.. ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తూ.. స్వామి సేవతోపాటు సమాజ అభ్యున్నతికీ దశాబ్దాలుగా తన తపస్సును ధారపోస్తున్నారు. అవధూత దత్తపీఠం ద్వారా భారతావనిలో మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా దేశదేశాల్లో భారతీయ ఆధ్యాత్మిక గరిమను చాటిచెబుతున్న మహనీయులు స్వామివారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌కు విచ్చేసిన గణపతి సచ్చిదానంద స్వామితో 'చింతన' ప్రత్యేక సంభాషణ నమస్కారం స్వామీజీ! సనాతన ధర్మం పరిరక్షణకు అవధూత దత్తపీఠం దశాబ్దాలుగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నది! ప్రస్తుతం పీఠం ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న ధార్మిక ప్రచార విశేషాలను మాతో పంచుకోగలరు! సనాతన ధర్మం పరిరక్షణకు అవధూత దత్తపీఠం అహరహం కృషి చేస్తూ వస్తున్నది. ఆ సమయానికి, ఆ సందర్భానికి తగినట్లుగా, దత్తుడు నడిపించినట్లుగా మేము నడుస్తూ ఉంటాం. పీఠంలోనూ, మా పీఠశాఖలలోనూ శాస్త్ర ప్రకారంగా నిరంతరం క్రతువులు జరుగుతూ ఉంటాయి. లోక కల్యాణార్థమై ఆయా కాలాలలో చేయవలసిన పూజలు, హోమాలు, వ్రతాలు విధిగా జరుగుతూ ఉంటాయి. విదేశాల్లోనూ దత్తపీఠం ఎన్నో ఆలయాలను నిర్మించింది! ధార్మిక ప్రచారం నిర్వహిస్తున్నది! గతంతో పోలిస్తే ఇప్పుడు విదేశాల్లో మన ధర్మం పట్ల ఎలాంటి వైఖరి ఉందని గమనించారు? మన హిందూ సంప్రదాయం పట్ల శ్రద్ధ పెరిగింది. మన ధర్మం పట్ల భయం, భక్తి పెరిగాయి. పైకి పాశ్చాత్యపు పోకడలు ప్రదర్శిస్తూ ఉన్నా ఇంటా, బయటా కూడా దేవుడికి దండం పెడుతూనే ఉన్నారు. అందుకే అక్కడ ఉన్న అన్ని ధార్మిక సంస్థలలోని భక్తులు ఆధ్యాత్మికరంగంలో అపూర్వ విజయాలు సాధిస్తున్నారు. ఎవరూ సాధించలేని రికార్డ్‌లు నెలకొల్పుతున్నారు. ఆధ్యాత్మిక పురోగతి కనిపిస్తున్నందుకు చాలా సంతోషం. ఆధ్యాత్మిక సేవతోపాటు సామాజిక సేవలకూ దత్తపీఠం కృషి చేస్తున్నది. సేవాపథంలో మీరు అమలు చేస్తున్న ప్రణాళికల వివరాలు.. మాది దత్త సంప్రదాయం. దత్తుడు చెప్పినట్టుగా మేము నడుస్తూ ఉంటాం. దత్తుడు 'ఈ సత్కార్యాన్ని ఇప్పుడు చెయ్యి' అని ఆజ్ఞాపిస్తాడు. వెంటనే దానిని మేము ఆచరిస్తాం. అంతేకానీ ముందుగా నిర్ణయించి పెట్టుకొని అమలు చేయడం, అనుకూలంగా లేకపోవటంతో అమలు చేయకపోడం అనేవి ఉండవు. పీఠ పర్యవేక్షణలో అన్నదానం, విద్యాదానం, వృద్ధుల కోసం 'అమ్మ ఒడి', 'వాగ్దేవి' పేరుతో మూగ, చెవుడు సమస్యలు ఉన్న పిల్లలకు తగిన పాఠశాల, ఇంకా వృద్ధాశ్రమాలు, గోసేవ వంటి సేవలు కొనసాగుతున్నాయి. ఆధ్యాత్మికతను, అధునాతన విజ్ఞానాన్ని ఎలా సమన్వయం చేసి చూడాలి? అసలు ఈ సమన్వయం అనేది సమంజసమైనదేనా? సమంజసమైనదే! ఈనాటి భౌతికశాస్త్రం అణుఖండాల చలనాన్ని గురించి పరిశీలించి, పరిశోధించి నోబెల్ బహుమతులు సాధించి.. చివరికి మన సిద్ధాంతంలోకే చేరుతున్నది. ఇది మన కంటికి కనిపిస్తూనే ఉంది. సంతోషం. నిన్నటి దాకా జడమనుకొన్నది ఇవాళ విజ్ఞానశాస్త్రం ప్రకారంగా కూడా చేతనమే అవుతున్నది. ఉపనిషత్తులలో 'సర్వం ఖల్విదం బ్రహ్మ' ఈ ప్రపంచమంతా బ్రహ్మపదార్థమే అని పేర్కొని ఉంది. అంటే చైతన్యమే అని నిశ్చయంగా ఘోషించింది. పూర్వం కార్తవీర్యుడు ద్వైతంలో కొట్టుమిట్టాడుతూ ఉండేవాడు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com